# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు 8




భారీ టిప్పర్ వాహనాలతో చెరువును నింపుతున్న కబ్జాదారులు..

చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాల్లో ఎవరిని నిందించాలి..? రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల ప్రమేయం లేకుండా సాధ్యమేనా..? గాజులరామారం చెరువు నీటిపారుదల శాఖ నోటిఫికేషన్ ప్రకారం 11-73 ఎకరాలుగా హెచ్ఎండిఏ కెడస్టల్, ఎఫ్‌టిఎల్ కోఆర్డీనేట్స్ మ్యాప్‌లలో స్పష్టంగా పొందుపరిచారు.. అయినప్పటికీ ధరణీలో మాత్రం 03-28 ఎకరాలు ప్రభుత్వ భూమిగా చూపిస్తుంది.. మిగిలిన చెరువు స్థలం కాకి ఎత్తుకెళ్ళిందా..? మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుంది..?మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ ప్రాంతంలో 70 ఏళ్ళుగా నివసిస్తున్న వడ్డెర బస్తీ వాసులకు ఖాళీ చేయాలని నోటీసులు జారీచేసిన రెవెన్యూ యంత్రాంగం..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 సర్కారు భూమి 353.35 ఎకరాల కబ్జాదారులకు "ప్రభుత్వ నిధులతో" సీసీరోడ్లు నిర్మించారు.. పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనాలతో హెచ్చరించినా.. సంబంధిత అధికారులు బహిరంగంగానే సహకరించి సీసీరోడ్డు పూర్తిచేసి ప్రారంభించారు.. మేడ్చల్ జిల్లా అధికారుల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సీఎస్ దృష్టి సారించాలని బీజేపీ నేతలు కోరుతున్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 29:**

## రూ.100 కోట్లు విలువైన..!

# మద్యాల చెరువు కబ్జా..!

## కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ ఆక్రమణ..



గాజులరామారం మద్దెల చెరువులో బండరాళ్ళు, మట్టితో పూడ్చేసిన ఫైల్‌ఫోటో..

-2లో

- గాజులరామారం లేక్ఐడి నెం.2800/EN/15 చెరువు ఇరిగేషన్ ప్రకారం 11-73 ఎకరాలు..
- బండరాళ్ళు, మట్టితో నింపుతూనే, ప్రహరీగోడ నిర్మిస్తున్న కబ్జాదారులు..
- రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతోనే చెరువులు కబ్జా అంటూ బీజేపీ విమర్శలు..
- "హైడ్రా" చర్యలు కొనసాగుతున్న తరుణంలో..! బరితెగించి చెరువులు కబ్జాకు పాల్పడుతున వైనం..
- ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలకు సహకరించిన విషయంలో గతేడాది ఆర్ఐ, విఆర్ఏలు సస్పెండ్..!
- ఇప్పుడు మద్యాల చెరువు కబ్జాలోనూ అధికారుల సహకారం ఉన్నట్లు బీజేపీ ఆరోపణలు..

## అధికారులు-ప్రజాప్రతినిధులు...

# జోడెడ్లలా పనిచేయాలి

## రాష్ట్ర రెవెన్యూ, గృహా, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

- మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్ నల్సర్ లా యూనివర్సిటీ లో ఆదివారం రెవెన్యూ సదస్సు నిర్వహణ..
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల తహాసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమం రెవెన్యూ సదస్సు..
- ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..
- ప్రిన్సిపల్ సెక్రటరీ నవిన్ మిట్టల్.. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్.. మంత్రికి స్వాగతం పలికారు..
- రాష్ట్రం మొత్తం సుమారు 972 మంది తహాసీల్దార్‌లు ఉన్నారని..!
- గ్రామీణ, మండల స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా ఎదుర్కొంటున్నారని..!
- సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం..



రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి పొంగులేటి..







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 29:** ప్రభుత్వం పక్షాన అన్నివేళలలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లాల పని చేస్తూ..! ప్రజలకు ఉత్తమ సేవలు అందించి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహా, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు..మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ 'లా' యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. రాష్ట్రంలోని 33 జిల్లాల తహాసీల్దార్‌ల ముఖాముఖి

-3 లో

# రూ.100 కోట్లు విలువైన..! మద్యాల చెరువు కబ్జా..!


| Sro Name [Sro Code] | Survey No. | Sub S y No. | Plot No. | Extent (Unit) | Volume No. / Page No. | Reason | Letter/Memo/Order/Notification No. / Letter/Memo/Order/Notification Date | Remarks | Authority |
|---|---|---|---|---|---|---|---|---|---|
| QUTHBULLAPUR [1521] | 335 | - | - | 20.03() | - / - | Govt Land | LR.NO E1/MDL/D1/1532/2017 / 24-07-2024 | Central Government | - |

Prohibited Properties in Urban Prohibited Register

(TM3) Apply for Mu
(TM4) Application for suc including assigned lands( without PPB)
(TM5) Application Partition
(TM6) Application
(TM7) Application for NAI

Show 10 entries

| Village | Name | Survey No | Extent (Ac.Gts) | Nature of Land |
|---|---|---|---|---|
| Gajularamaram | Government Lands | 335 | 3.2800 | ప్ర. భూమి/ ప్రభుత్వ భూమి/ ప్రభుత్వము |
| Gajularamaram | Houses/House Sites | 34 | 2.3350 | దస్తు గర్హా |
| Gajularamaram | Houses/House | 34/అ | 2.3350 | దస్తు గర్హా |




**District**
Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
**Mandal**
Quthbullapur | కుతుబుల్లాపూర్
**Village**
Gajularamaram | గాజులరామారం


**Khata Number**
241
**Survey No./ Sub-Division No.**
335/1/5
**Pattadar Name**
అంజిరెడ్డి పి / అంజిరెడ్డి పి

**Father / Husband's Name**
నర్సింహ్మారెడ్డి / నర్సింహ్మారెడ్డి
**Caste Category**
General
**Gender**
Unknown

**Total Extent (Ac. Gts)**
3.0000

- **మొదటి పేజీ తరువాయి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంతో..! చెరువులు, కుంటలు, కట్టుకాలువలు, ప్రభుత్వ భూములు బహిరంగంగానే కబ్జాలకు గురవుతున్నాయి.. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల ప్రమేయం లేకుండా సాధ్యం కాదని, తీవ్ర విమర్శల పాలవుతుంది.. కుత్బుల్లాపూర్ గాజులరామారం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 307, 342, 329 కబ్జాదారులకు సహకరించిన ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలను గత సంవత్సరం కలెక్టర్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే..! ప్రస్తుత జిల్లా ఉన్నతాధికారి నిర్లక్ష్యమో.. లేక ప్రభుత్వ పెద్దల (పాలకుల) ఆదేశాలతో రెవెన్యూ సంబంధిత అధికారులు సహకరించే తత్వమో..? తెలియదు కానీ..! అధికారుల కనుసన్నల్లోనే ఈ చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని మాత్రం స్పష్టమవుతోంది.. పాలకుల అండతో పాటు, జిల్లా ఉన్నతాధికారి సహకారం లభించడంతో అక్రమార్కులకు సహకరించి, కబ్జాలు బహిరంగగా తయారయ్యాయి..



**చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై నిత్యం వార్తా కథనాలు వచ్చినప్పటికీ..! అధికారుల విధుల్లో పారదర్శకత లోపిస్తుంది.. ప్రమోషన్‌లతో ఉన్నత పదవులను చేపట్టిన అధికారులైనా..! ఉన్నతమైన చదువులతో నేరుగా జిల్లా స్థాయి అధికారులుగా విధుల్లో ఉన్నప్పటికీ..!ఆఫీసులకు అలంకార ప్రాయంగానే తయారయ్యారని విమర్శలు వస్తున్నాయి.. ఉమ్మడి రాష్ట్రంలో కబ్జాలు సాధ్యం కాకపోయినా ..? సాధించి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంతో కబ్జాలు పెరిగాయాని..! రాజకీయ పార్టీల నేతలు, అధికారులు కుమ్మక్కై, పరిపాలనా అంతా మన చేతుల్లోనే ఉంటుంది.. మనం ఏం చెబితే అదే ఫైనల్ అన్న సినీ డైలాగ్‌లను తలపించే విధంగా..! భూ కబ్జాదారులకు సంబంధిత అధికారులు బహిరంగంగానే సహకరించడం సులభతరంగా మారింది.. కొందరు 'ఆపరేషన్ హైడ్రా'ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని..! సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల్లో నిజనిజాలు ఎలా ఉన్నప్పటికీ..! కబ్జాదారుల్లో భయం లేకుండా పోయిందని గాజులరామారం "మద్దెల చెరువు" కబ్జాతో తేటతెల్లం అవుతుంది..**

Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
**Mandal**
Quthbullapur | కుతుబుల్లాపూర్
**Village**
Gajularamaram | గాజులరామారం

**Khata Number**
955
**Survey No./ Sub-Division No.**
335/1/2
**Pattadar Name**
పి విజయ కుమార్ / పి విజయ కుమార్

**Father / Husband's Name**
పి సోమయ్య / పి సోమయ్య
**Caste Category**
General
**Gender**
Male

**Total Extent (Ac. Gts)**
2.0000
**Nature of Land**
Patta
**Classification of Land**
Metta/ Dry

**Market value of Survey no.(in INR)**
47190000
**Land Status**
Digital Signed
**Land Type**
Agriculture Lands

Top

Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
**Mandal**
Quthbullapur | కుతుబుల్లాపూర్
**Village**
Gajularamaram | గాజులరామారం

**Khata Number**
956
**Survey No./ Sub-Division No.**
335/1/4
**Pattadar Name**
S జానకి రామయ్య / S జానకి రామయ్య

**Father / Husband's Name**
వెంకట నారాయణ / వెంకట నారాయణ
**Caste Category**
**Gender**
Unknown

**Total Extent (Ac. Gts)**
3.0000
**Nature of Land**
Houses
**Classification of Land**
Metta/ Dry

**Market value of Survey no.(in INR)**
47190000
**Land Status**
Digital Signed
**Land Type**
Agriculture Lands

Top

## గాజులరామారం సర్వే నెం.335 మద్యాల చెరువు కబ్జా..

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం కబ్జాలపై సంబంధిత అధికారుల చర్యలు ఎప్పుడూ తాత్కాలికమే..! శాశ్వత చర్యలు చేపట్టిన దాఖలాలు మచ్చుకు కూడా లేవంటే నమ్ముతారా..? సర్వే నెం.333, 334, 335 ప్రభుత్వ భూములు.. ఒకప్పటి జాగీరు దారుల భూములుగా రికార్డులతో పాటు స్థానికుల ఆరోపణలు ఉన్నాయి.. గాజులరామారం సర్వే నెం.335 మొత్తం 11-73 ఎకరాల మద్యాల చెరువు ఉన్నట్లు హెచ్ఎండిఏ లేక్స్‌లో మ్యాప్‌ల ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది.. 335 సర్వే నెం.లో మద్యాల చెరువు లేక్ఐడి :2800/EN/15 ఇరిగేషన్ నోటిఫికేషన్ ప్రకారం 11.73 ఎకరాలు ఉంది.. సుమారు రూ.100 కోట్ల విలువచేసే చెరువును, ఇటీవల కాలంలో చెరువు మొత్తం రాళ్ళు, మట్టితో నిప్పుతూ, కంపౌండ్ వాల్ నిర్మాణ జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా సహకరించడం వల్లనే.. కబ్జాదారులు రెచ్చిపోతున్నారని బీజేపీ నేత ఆకుల సతీష్ పేర్కొన్నారు.. కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఆస్తులు కాజేసే కేటుగాళ్ళకు బహిరంగంగానే సహకరించడం బాధాకరం..రెవిన్యూ,ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్ అధికారుల చర్యల శూన్యం.. ఒకవైపు చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం,ఆపరేషన్ 'హైడ్రా'ను ఏర్పాటు చేసి, కూల్చివేతలు చేపట్టి, కేసులు, పెడుతున్నా..! అధికారుల్లో కబ్జాదారుల్లో భయం కనిపించకపోవడం బరితెగింపుగా ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ రెవెన్యూ, ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్ అధికారులు తక్షణమే చెరువుల్లో పనులు నిలిపివేసి, కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని, మద్దెల చెరువును కాపాడాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..

# అధికారులు-ప్రజాప్రతినిధులు.. జోడెడ్లలా పనిచేయాలి..









## రెవెన్యూ చట్టాలను సవరిస్తాం..

రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలకు తహసీల్దార్‌లు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణలోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఏ విధంగా, ఏంచేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందో..! ప్రజలకు మేలు జరిగేలా పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తున్నట్లు తెలిపారు.. అన్ని విధాల ఆలోచించి రెవెన్యూ చట్టాలను సవరిస్తామని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం ఆలోచిస్తుందని..! ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా వ్యవహరిస్తూ, ప్రజలకు సేవలందరిచాలని మంత్రి సూచించారు.. ధరణిలోని సమస్కలతో ప్రజలు,రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్‌వోఆర్ చట్టాల రూపకల్పన చేశారని మంత్రి పొంగులేటి అన్నారు..

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.. ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ (సీసీఎల్ఏ) నవిన్ మిట్టల్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మంత్రిని సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లాల పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు.. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తహాసీల్దార్లకు సూచించారు. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని మంత్రి కొనియాడారు.. అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సుమారు 972 మంది తహాసీల్దార్‌లు ఉన్నారని, గ్రామీణ, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను.. తహశీల్దార్‌ల ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ ముఖాముఖి సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు..



## రైతులను విసుక్కోకుండా మర్యాదతో వ్యవహరించాలి..

సదస్సుకు హాజరైన వారందరు ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుండి వచ్చిన వారై ఉంటూరు.. కనుక రైతుల సమస్యలు మీకందరికి తెలుసని, ఎవరైన రైతులు, పేదవారు ఏవైనా సమస్యలతో తహశీల్దార్ దగ్గరికి వస్తే వారిని విసుక్కొకుండా, కనీస మర్యాదతో సౌమ్యంగా మాట్లాడాలని మంత్రి తహాసీల్దార్లకు సూచించారు.. రెవెన్యూ శాఖలలో ఎంత నిజాయితీగా పని చేసినప్పటికీ..! నిందలు తప్పవు, కనుక ప్రతిఒక్కరూ అంతరాత్మ సాక్షిగా పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌళిక వసతులు, ఫర్నీచరు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయినా, అనేక సమస్యలను ఎదుర్కొంటూ కూడా ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నారన్నారు.. అందుకు అగుణంగా మీసమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.. అధికారులు తప్పు చేస్తే, చెడ్డపేరు వస్తుందో లేదో గాని, ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు. అందువల్ల మీ స్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉంటూ పాజటివ్‌గా ఆలోచిస్తూ ప్రజలకు మంచి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి తహాసీల్దార్లను కోరారు.. ముందుగా రాష్ట్రస్థాయిలో తహాసీల్దార్లు తెలిపిన వారి శాఖపరమైన, వ్యక్తిగత సమస్యలను, సలహాలను సానుకూలంగా మంత్రి ఆలకించారు. వాటికి ప్రతిస్పందిస్తూ రెవెన్యూ శాఖకు పెద్దన్న లా నేను ఉంటూ న్యాయమైన మీ అందరి సమస్యలను తీరుస్తానని మంత్రి హామీ ఇచ్చారు..

## నేడు చారిత్రాత్మక దినం: సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్..

ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవిన్ మిట్టల్, ఐఎఎస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోనే నేడు చారిత్రాత్మకమైన రోజుగా భావించాలని కొనియాడారు.. నా 28 సంవత్సరాల సర్వీసులో రెవెన్యూ మంత్రి తహాసీల్దార్లతో ముఖాముఖీ మాట్లాడడం ఇదే మొదటిసారి అన్నారు. గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు ఏశాఖలు చేయలేని పనులను సైతం రెవెన్యూ శాఖ నిర్వహిస్తుందని ప్రిన్సిపల్ సెక్రటరీ అన్నారు. మీ సమస్యలను వినడానికి, వాటికి తగురీతిలో పరిష్కరించడానికే మంత్రి విచ్చేసారని, జిల్లాల వారిగా సమస్యలను మంత్రికి వివరించాలని తహాసీల్దార్లను కోరారు. ఈ కార్యక్రమానికి సహాకరించిన నల్సార్ లా యూనివర్సిటి వైస్ ఛాన్సలర్‌ను శాలువ, మెమెంటోతో మంత్రి సన్మానించారు. అనంతరం 33 జిల్లాల తహాసీల్లార్లు జిల్లాల వారిగా మంత్రితో కలిసి గ్రూప్ ఫోటోలు తీయించుకున్నారు..






## ఇవెక్కడి గలీజు డ్యాన్సులు.. హైదరాబాద్ పాతబస్తీలోని బండ్లగూడలో..



**హైదరాబాద్ పెన్ పవర్:** పాతబస్తీ బండ్లగూడలో ముజ్రా పార్టీని టాస్క్ ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. నలుగురు ట్రాన్స్‌జెండర్లతో పాటు 8 మంది యువకులు.. మొత్తం 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బండ్లగూడ గౌస్‌నగర్‌లోని లేక్‌వ్యూ హిల్స్‌లో కాంపౌండ్ వాల్ ఉన్న ఒక ఫ్లాట్‌లో గుట్టు చప్పుడు కాకుండా ముజ్రా పార్టీ నడిచింది. అయితే ఈ పార్టీ గురించి పక్కా సమాచారంతో సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారు.

బండ్లగూడలోని లేక్ వ్యూ హిల్స్ గౌస్ నగర్‌లో కాంపౌండ్ వాల్ ఉన్న ప్లాట్‌లో ఆర్గనైజ్డ్ ముజ్రా పార్టీ జరుగుతుందని గుర్తించారు. నలుగురు ట్రాన్స్‌జెండర్లతో కలిసి 8 మంది యువకులు అశ్లీల నృత్యాలు చేస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ట్రాన్స్‌జెండర్లు అసభ్యకరమైన వస్త్రధారణలో ఉండి యువకులతో కలిసి చిందులేశారు. పెద్ద పెద్దగా కేకలేస్తూ.. పాటలు పెట్టుకుని డ్యాన్సులు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఒక యాంప్లిఫైయర్‌ను, ఒక లౌడ్ స్పీకర్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ ఏరియాల్లో కుండపోతగా కురుస్తుందిగా..!



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాలలో ఆదివారం రాత్రి ఉన్నట్టుండి వర్షం కురిసింది. సుచిత్ర,పేట్ బషీరాబాద్,కొంపల్లి, దుండిగల్, మల్లంపేట్, గండి మైసమ్మ, సూరారం,చింతల్,జీడిమెట్ల, షాపూర్ నగర్,గాజులరామారంలో వర్షం కురుస్తుంది. మియాపూర్, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, చందానగర్, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, మాదాపూర్‌లో భారీ వర్షం కరిసింది. హైదరాబాద్‌లో ఆదివారం మధ్యాహ్నం నుంచి పొడిగా ఉన్న వాతావరణం సాయంత్రానికి మారిపోయింది. నల్లటి మబ్బులతో నిండిపోయి చీకటి కమ్మేసింది. ఆఫీసుల నుంచి ఇండ్లకు వెళ్లే టైం కావడం, వీకెండ్ అవడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జాం అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ కారణంగా మెట్రో రైళ్లకు మరింత రద్దీ పెరిగింది.

# రూ.32,237 కోట్లతో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ

- హైదరాబాదులో కొత్తగా ఏర్పాటయ్యే ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు
- 6 కారిడార్లలో 116.2 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు
- ఒకటిన్నర కిలోమీటరు దూరం భూగర్భంలో ప్రయాణించనున్న మెట్రో



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులను రూ.32,237 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండో దశలో... కొత్తగా ఏర్పాటవుతున్న ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు పరుగులు తీయనుంది. మొదటి దశలో మూడు కారిడార్లలో మెట్రో రైలు 69 కిలోమీటర్ల మేర పరుగులు తీస్తోంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు విస్తరిస్తారు. రెండో దశ పూర్తయితే మొత్తం 9 కారిడార్లలో 185 కిలోమీటర్ల పరిధిలో మెట్రో రైలు పరుగులు తీయనుంది.

రెండో దశలో ఎయిర్ పోర్ట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రో రైలు వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆరాంఘర్–బెంగళూరు రహదారిపై కొత్త హైకోర్టు మీదుగా ఎయిర్ పోర్టుకు మెట్రో రైలు మార్గం ఏర్పాటు చేయనున్నారు.

కారిడార్–4లో నాగోల్ నుంచి శంషాబాద్ వరకు 36.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గానికి ప్రభుత్వ ఆమోదం లభించింది. ఎయిర్ పోర్టు కారిడార్ లో సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరం భూగర్భంలో మెట్రో రైలు ప్రయాణించనుంది.

ఫోర్త్ సిటీకి రూ.8 వేల కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలును తీసుకురానున్నారు. మెట్రో రెండో దశ డీపీఆర్ లను త్వరలోనే కేంద్రం అనుమతి కోసం పంపనున్నారు.

# బాలికపై యువకుడి అత్యాచారం... ఆగ్రహంతో నిందితుడి ఇంటికి నిప్పు పెట్టిన గ్రామస్థులు

## సిద్దిపేట జిల్లా గురువన్నపేటలో ఉద్రిక్తత

## కార్లు ధ్వంసం చేసిన మహిళలు

## నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** అభంశుభం తెలియని బాలికపై అత్యాచారం చేసిన యువకుడిపై గ్రామస్తులు మండిపడ్డారు. ఇదేం పనంటూ నిలదీసేందుకు నిందితుడి ఇంటికి వెళ్లారు. అయితే, అప్పటికే సదరు యువకుడు పరారయ్యాడు. దీంతో కోపం పట్టలేక నిందితుడి ఇంటికి గ్రామస్తులు నిప్పు పెట్టారు. పోలీసుల ముందే ఇంటి ముందున్న కార్లను మహిళలు ధ్వంసం చేశారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా నిందితుడి ఇంటిపై దాడి చేశారు. సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో చోటుచేసుకుందీ ఘటన..బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బాలికపై గ్రామానికే చెందిన ఓ యువకుడు అత్యాచారం చేశాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మండిపడ్డారు. చుట్టుపక్కల వారితో కలిసి నిందితుడి ఇంటికి వెళ్లారు. అత్యాచారం విషయం తెలిసి గ్రామస్థులంతా అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలిసి నిందితుడు పరారయ్యాడు.గ్రామస్థుల ఆందోళన విషయం తెలియడంతో పోలీసులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే, గ్రామస్థులు వెనక్కి తగ్గలేదు. ఆగ్రహంతో నిందితుడి ఇంట్లో పెట్రోల్ చల్లి నిప్పంటించారు. ఇంటి ముందు నిలిపిన వాహనాలపై మహిళలు దాడి చేశారు. అద్దాలు పగలగొట్టారు. దీంతో పోలీసులు లాఠీచార్జి చేసి గ్రామస్తులను చెదరగొట్టారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# లడ్డూ వ్యవహారంలో మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నాం: సిట్ చీఫ్ సర్వశ్రేష్ట త్రిపాఠి

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం

## సిట్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

## గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ దర్యాప్తు

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంలో సిట్ రెండో రోజు కూడా విచారణ షురూ చేసింది. తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్ సభ్యులు మరోసారి సమావేశం అయ్యారు. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలోని సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించాలని నిర్ణయించారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ వెంకటరావు నేతృత్వంలో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు. విచారణలో భాగంగా... సిట్ అధికారులు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను పరిశీలించారు. టీటీడీ బోర్డు దగ్గర్నుంచి, ఇతర అధికారులు, సిబ్బంది పాత్ర వరకు సమగ్రంగా దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. సిట్ అధికారుల్లోని ఓ బృందం తమిళనాడులోని దుండిగల్ వెళ్లి, టీటీడీకి నెయ్యి సరఫరా చేసే ఏఆర్ ఫుడ్స్ సంస్థను పరిశీలించనుంది. మరో బృందం తిరుమలలోని లడ్డూ పోటు, విక్రయ బృందాలను, లడ్డూ తయారీకి ఉపయోగించే ముడిసరుకులను పరిశీలించనుంది. లడ్డూ తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. మరో బృందం



టీటీడీ పరిపాలనా భవనంలో విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, సరఫరా అంశాల్లో టీటీడీ, ఏఆర్ ఫుడ్స్ డెయిరీ మధ్య జరిగిన ఒప్పందాలను పరిశీలించనుంది.

కాగా, ఇవాళ పోలీస్ గెస్ట్ హౌస్ లో భేటీ అనంతరం సిట్ అధికారులు టీటీడీ ఈవో జె.శ్యామలరావును కలిశారు. తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఈ సమావేశం జరిగింది. అనంతరం, సిట్ చీఫ్ సర్వశ్రేష్ట త్రిపాఠి మీడియాతో మాట్లాడారు.

లడ్డూలో ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు చేస్తామని చెప్పారు. దీనిపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును సిట్ కు బదిలీ చేస్తున్నట్టు తెలిపారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ ఫుడ్స్ డెయిరీపై విచారణ చేపడతామని వెల్లడించారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణలో పాలుపంచుకుంటారని ఐజీ వివరించారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, దీనిపై నివేదిక సమర్పించడానికి కాలపరిమితి ఏమీ లేదని స్పష్టం చేశారు.

# ఆ కాలేజీలను కూడా వదలం.. హైడ్రా కమిషనర్ క్లారిటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**వరద నీరు వెళ్లకుండా చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి హైదరాబాద్, చుట్టుపక్కల వేలాది కట్టడాలు అక్రమంగా వెలిశాయి. దాంతో వర్షాకాలం వచ్చిందంటే వరదలు సిటీని ముంచెత్తుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరదల్లో పడి కొట్టుకుపోతున్నారు. దాంతో కబ్జాలన్నింటికీ చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

హైడ్రా వ్యవస్థ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు వందలాది సంఖ్యలో అక్రమ కట్టడాలను కూల్చివేసింది. ఎకరాల కొద్దీ భూములను రికవరీ చేసింది. ముఖ్యంగా వీకెండ్ వచ్చిందంటే హైడ్రా మరింత దూకుడుగా ముందుకు వెళ్తోంది. ప్రతీవారం శని, ఆదివారాల్లో తన పనిని మరింత పెంచుతోంది. అయితే.. నిన్న ఈ రోజు హైడ్రా దూకుడుకు బ్రేక్ పడింది. దానికి కారణాలూ లేకపోలేదు. ఇటీవల అమీన్‌పూర్‌లో హైడ్రాకు భయపడి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే.. హైడ్రా ఆమె ఇంటికి మాత్రం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని క్లారిటీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఈ అంశాన్ని బాగా ప్రచారం చేశాయి. అటు సోషల్ మీడియా వేదికగానూ నిలదీశాయి. దీంతో చాలా



మందిలోనూ హైడ్రా పట్ల కాస్త వ్యతిరేకత భావన ఏర్పడింది. అలాగే.. కూకట్‌పల్లి పరిధిలో చేపట్టిన కూల్చివేతల క్రమంలో అక్కడి బాధితులు ఏడిచారు. అది కూడా బాగా వైరల్ అయింది. వాస్తవానికి కూలగొట్టిన షెడ్లు మాత్రమే బాధితులవి. అక్కడి స్థలాన్ని వేరే వ్యక్తి కబ్జా చేసి వీరికి రెంట్ నిమిత్తం ఇచ్చాడనేది తరువాత వచ్చిన క్లారిటీ.

మరోవైపు.. మూసీ నది ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం సిద్ధం కావడంతో అక్కడి కట్టడాలను కూల్చివేసేందుకు హైడ్రాకు ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో అక్కడి బాధితుల నుంచి కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. అటు మహిళ ఆత్మహత్య.. ఇటు మూసీ బాధితుల నుంచి వ్యతిరేకత రావడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మీడియా ముందుకు వచ్చారు. హైడ్రా లక్ష్యం.. జరిగిన అంశాలను వివరించారు.

ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌజ్ అంశాన్ని కూడా రంగనాథ్ ప్రస్తావించారు. జన్వాడ ఫామ్ హౌజ్ హైడ్రా పరిధిలోకి రాదని, అది జీవో 111 పరిధిలో ఉందని స్పష్టం చేశారు. తమ పరిధిలో ఉంటే తప్పకుండా కూల్చేవారమని చెప్పారు. ఇక.. ఒవైసీ మెడికల్ కాలేజీతోపాటు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిల కాలేజీల గురించి కూడా వివరించారు. ఇప్పటికే ఆ కాలేజీలకు నోటీసులు పంపించామని తెలిపారు. విద్యాసంవత్సరం ముగిసిన తరువాత తప్పకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యాసంవత్సరం ముగిశాక వాటిని కూడా కూలుస్తామని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను కూల్చడం తమ లక్ష్యం కాదని, ఇంతవరకు తాము ఒక్క పేద ఇల్లు కూడా కూల్చలేదని స్పష్టం చేశారు. తాము కూల్చినవన్నీ కూడా కబ్జాలో ఉన్నవేనని తెలిపారు. విల్లాలను నిర్మించిన వారంతా పెద్దలేనని.. హైడ్రాపై నెగెటివ్ ప్రచారంలోనూ వారి హస్తం ఉందని పేర్కొన్నారు.

## ఎన్నికల వేళ పెరోల్ పై రేపిస్ట్ బాబా?... తెరపైకి కొత్త చర్చ!!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇద్దరు మహిళా శిష్యురాళ్లపై అత్యాచారం కేసులో హర్యానాలోని డేరా సచ్ఛా సౌధా ఆశ్రమం అధిపతిగా ఉన్న గుర్మిత్ రామ్ రహీమ్ సింగ్ జైలు శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. అయితే అనూహ్యంగా వివిధ కారణాలతో ఆయనకు ఇప్పటికే పదిసార్లు పెరోల్ లభించిందని అంటున్నారు. దీనిపై ఇప్పటికే తీవ్ర విమర్శలు ఉన్నాయి. అయితే తాజాగా పదకొండోసారి కూడా తనకు పెరోల్ కావాలని ఆయన దరఖాస్తు పెట్టుకున్నాడు. దీంతో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హర్యానా ఎన్నికల వేళ ఇతడి పెరోల్ రిక్వస్ట్ వ్యవహారం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందే రామ్ రహీమ్ సింగ్ జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. వును... అక్టోబరు 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డేరా సచ్ఛా సౌధా ఆశ్రమం అధిపతిగా ఉన్న గుర్మిత్ రామ్ రహీమ్ సింగ్ పెరోల్ కు అభ్యర్థించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అయితే తన శిష్యులు, అనుచర బృందం ఇతరాత్రా మార్గాల్లోకి వెళ్లిపోకుండా ఇలా రామ్ రహీమ్ పెరోల్ పై పదె పదే బయటకు వస్తున్నారని అంటున్నారు. అయితే సరిగ్గా ఎన్నికలకు ముందు రావడంపై మాత్రం ఈసారి బలమైన చర్చ జరుగుతుంది. ఇతడు ఇప్పటికే 10సార్లు పెరోల్ పై వచ్చిన సందర్భాలు గమనిస్తే అవన్నీ ఎన్నికలు.. లేదా, రాజకీయ కారణాల నేపథ్యంలోనే ఉన్నట్లు కనిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా 10 సార్లు పెరోల్ పై బయటకు వచ్చిన 10 సార్లు కలిపితే ఇతడు సుమారు 8 నెలల పాటు బయటే ఉన్నాడని అంటున్నారు. అయితే ఈ సారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు వస్తుండటంతో వాటిని ప్రభావితం చేసేందుకే ఇలా బయటకు వస్తున్నాడా అనే చర్చ నెలకొంది. కాగా... హర్యానాలో బీజేపీ %–% కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగుతున్న వేళ గుర్మిత్ పెరోల్ లో బయటకు రానున్నారనే విషయం ఏమేరకు ప్రభావం చూపిస్తుందో అనేది ఆసక్తిగా మారింది.

## ఛార్జీలు విధిస్తే.. వదిలేయటానికి సిద్ధమనట

**హైదరాబాద్ పెన్ పవర్:** గతంలో చేతిలో ఉండే క్యాష్ తో కొనుగోలు చేసే పరిస్థితి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చేతిలో క్యాష్ అంతగా లేని పరిస్థితి. చెల్లింపుల కోసం ఆన్ లైన్ ను ఆశ్రయిస్తున్న పరిస్థితి. ఇక.. చిన్న చిన్న మొత్తాల్ని సైతం ఆన్ లైన్ వేదికగా చేసుకొని వాడుతున్న పరిస్థితి. ఇంతలా వాడుతున్న యూపీఐ మీద ఛార్జీలు విధిస్తే.. స్పందన ఎలా ఉంటుంది? వారెలా రియాక్టు అవుతారన్న దానికి నిదర్శనంగా ఒక సర్వేను నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారి నుంచి వచ్చిన ఫలితం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సర్వేలో పాల్గొన్న వారిలో 75 శాతం మంది తమ అభిప్రాయాల్ని వెల్లడించేందుకు సిద్ధమయ్యారు. వారిలో కేవలం 22 శాతం మందే ఫీజు చెల్లించేందుకు సుముఖత వ్యక్తమైంది. సర్వే ప్రకారం 38 శాతం మంది యూజర్లు తమ చెల్లింపుల్లో 50 శాతం లావాదేవీలకు డెబిట్.. క్రెడిట్ లేదంటే ఇతర డిజిటల్ విధానాలు కాకుండా యూపీఐనే ఉపయోగిస్తున్నట్లు తేలింది. %ూశ్రీంశీ =ఘుస% – లడ్డూ ఇష్యూ : టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? జులై రెండో వారం నుంచి సెప్టెంబరు మూడో వారం మధ్య నిర్వహించిన సర్వేలోని ప్రశ్నలకు 42వేల మంది సమాధానాలు ఇచ్చారు. మొత్తం 308 జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీల అంశానికి పదిహేనువేలకు పైనే సమాధానాలు వచ్చినట్లుగా పేర్కొన్నారు. వీరిలో అత్యధికులు ఛార్జీలకు సుముఖంగా లేరు. అంతేకాదు.. ఛార్జీల్ని విధించటమే లక్ష్యమైతే.. యూపీఐ చెల్లింపుల్ని విడిచిపెట్టేందుకు సిద్ధంగా ఉండటం గమనార్హం

# గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణాలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ కి అది ఎంత కష్టతరమైన బాధ్యతో తెలిసి వస్తోంది. ఓటమి చెంది పది నెలలు అవుతోంది. పార్టీ గ్రాఫ్ మాత్రం ఎక్కడా పెరగడం లేదు. అదే సమయంలో క్యాడర్ నిస్తేజంలో ఉంది. కేసీఆర్ అయితే ఫాం హౌస్ కే పరిమితం అవుతున్నారు.

పార్టీలోని నాయకులు తలో దారీ చూసుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు అంతా పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. అలా ఇప్పటికే అరడజన్ మంది దాకా చేరిపోయారు. ఇపుడు చూస్తే అది కొంత ఆగింది. దేనికి అంటే హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్ల మేరకు అని అంటున్నారు.

ఆ మేరకు బీఆర్ఎస్ తమ పార్టీ ఎమ్మెల్యేల గోడ దూకుడు మీద స్పీకర్ ఇచ్చిన ఫిర్యాదు మీద ఆయన స్పందనను తెలియచేయాల్సి ఉంది. దాంతో దీని మీదనే గులాబీ పార్టీ కోటి ఆశలు పెట్టుకుంది. అయితే స్పీకర్ తన స్పందనను తెలియచేస్తూ కోర్టుకు అన్నీ తెలియచేస్తారు అని అంటున్నారు

దాంతో ఈ వ్యవహారం ఏదో తేలిన తరువాత మరింత మంది గులాబీ పార్టీ నుంచి గోడ దూకుడుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ లోకి జంప్ చేసిన నేతలు అంటున్నారు. దీని మీద బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి చేరిన దానం నాగేందర్ మాట్లాడుతూ తమపైన హైకోర్టులో నడుస్తున్న కేసుని బూచిగా చూపించి కాంగ్రెస్ లోకి రావాలని చూస్తున్న ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ అగ్ర నేతలు ఆపుతున్నారని సంచలన




ఆరోపణలు చేశారు.అయితే వారంతా కొంత లేట్ అవవచ్చు కానీ చేరేది మాత్రం పక్కాగా కాంగ్రెస్ పార్టీలోనే అని ఆయన జోస్యం చెబుతున్నార్. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారు అని దానం నాగేందర్ అన్నారు.

వారిని కాంగ్రెస్ లో చేరకుండా ఎవరూ ఆపలేరని కూడా దానం బల్లగుద్దుతున్నారు. ఈ రకంగా దానం మాట్లాడడం ద్వారా గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపారని అంటున్నారు. నిజానికి కోర్టు డైరెక్షన్ తో కొంత ఊరట చెంది ఊపిరి పీల్చుకుంటున్న బీఆర్ఎస్ కి దానం తాజా కామెంట్స్ టెన్షన్ ని పుట్టిస్తున్నాయని అంటున్నారు.ఎందుకంటే తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ బారి నుంచి కాచుకోలేక ఆ పార్టీ సతమతం అవుతోంది. మరో వైపు చూస్తే మరి కొద్ది నెలలలో జీహెచ్ఎంసీకి ఎన్నికలు ఉన్నాయి. ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి చూస్తుంది. అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేసింది అని అంటున్నారు.

కాంగ్రెస్ గత ఏడాది చివరలో జరిగిన ఎన్నికల్లో రూరల్ సెక్టార్ లో గెలిచి మంచి విజయం సాధించింది కానీ జీహెచ్ఎంసీలో మాత్రం పెద్దగా పెర్ఫార్మ్ చేయలేకపోయింది. ఇపుడు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి విజయం చాలా అవసరం.

అందుకే బీఆర్ఎస్ ని టార్గెట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. దానం చేసిన కామెంట్స్ ని ఆ విధంగానే చూడాలని అంటున్నారు. సో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ మంత్రం నుంచి బీఆర్ఎస్ తప్పించుకోవడం కష్టమే అని అంటున్నారు. దాంతో పాటుగా బీఆర్ఎస్ కి ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని కాంగ్రెస్ గట్టిగా భావిస్తే మాత్రం అది గులాబీ పార్టీకి పెను సవాల్ గా మారుతుంది అని అంటున్నారు.అయితే గతంలో కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా లేకుండా బీఆర్ఎస్ చేసింది అని గుర్తు చేస్తున్నారు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అని అనుకుంటే మాత్రం బీఆర్ఎస్ ఏమీ చేయలేని పరిస్థితి అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# కశ్మీర్ లో అధికారం కోసం ఈ మాటలు అవసరమా ప్రియాంక?



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయం చేయాల్సిందే. అందునా పవర్ కోసం కొన్నితిప్పలు తప్పువు. అన్ని సందర్భాల్లో కాకున్నా కొన్ని సందర్భాల్లో కచ్చితంగా జాతీయ ప్రయోజనాలు .. దేశ సంరక్షణ లాంటి అంశాల్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాల్ని చూస్తే.. ఆ పార్టీ ఎప్పటికి మారుతుందన్న సందేహం కలుగక మానదు. దేశంలోని మిగిలిన అంశాలు వేరు. జమ్ముకశ్మీర్ అంశాన్ని వేరుగా చూడాల్సిన అవసరం ఉంది. తాజాగా జరుగుతున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ.. జమ్ముకశ్మీర్ లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్న ఆ పార్టీ.. కశ్మీర్ విషయంలో బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందన్న వాదనకు బలం చేకూరేలా ఆ పార్టీ ముఖ్యనేతల్లో ఒకరైన ప్రియాంక వాద్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే జమ్ముకశ్మీర్ కు తిరిగి రాష్ట్ర హోదాను ఇస్తామని పేర్కొన్నారు. ఆరని రావణకాష్ఠంలా మారిన కశ్మీర్ విషయంలోనూ.. ఆ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హోదాను ఇచ్చే ఆర్టికల్ 370 విషయంలో మరే ప్రభుత్వం చేయని రీతిలో మోడీ సర్కారు సంచలన నిర్ణయాన్ని తీసుకోవటం.. దేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరి కశ్మీర్ ను చేయటం తెలిసిందే. %ూశ్రీంశీ =ఝుఎ% – లడ్డూ ఇష్యూ : టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? అదే సమయంలో కేంద్రపాలిత ప్రాంతంగా మార్చి.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ తీరుపై జమ్ముకశ్మీర్ లోని రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. కొన్ని పార్టీలు అయితే.. రద్దు చేసిన ఆర్టికల్ 370 హోదాను పునరుద్ధరిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇలాంటివేళ..కాంగ్రెస్ ముఖ్యనేత ప్రియాంక సైతం జమ్ముకశ్మీర్ మీద అవగాహనలేమితో వ్యాఖ్యలు చేశారన్న వాదన వినిపిస్తోంది. జమ్ముకశ్మీర్ విషయంలో కాంగ్రెస్ కు స్పష్టమైన విధానం ఉందన్న ప్రియాంక చేసిన వ్యాఖ్యల్లో కీలక అంశాల్ని చూస్తే.. %ూశ్రీంశీ =ఝుఎ% – గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం – మా పార్టీ అధికారంలోకి రాగానే జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం. – సీజన్ వారీగా జమ్ము.. శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడిని పునరుద్ధరిస్తాం. – జమ్ముకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతాం. – మా నాన్నమ్మ ఇందిరకు జమ్ముకశ్మీర్ తో ఉన్న అనుబంధం వేరు. – ఆమె హత్యకు నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాల్ని చూడాలని మాతో చెప్పారు. – రాష్ట్ర హోదా కావాలంటే బీజేపీకి ఓటు వేయాలని అమిత్ షా అడుతున్నారు. రాష్ట్ర హోదా తీసుకున్నదే వారు. తీసుకెళ్లినోళ్లే ఎలా ఇస్తారు? – టీవీ ఎత్తికెళ్లినోళ్లే టీవీ కావాలంటే తమను అడగాలని చెప్పినట్లు వారి మాటలు ఉన్నాయి. జమ్ముకశ్మీర్ పై ప్రధాని మోడీకి ఎలాంటి ప్రేమా లేదు. – వారి రాజకీయ చదరంగంలో జమ్ముకశ్మీర్ అన్నది ఒక పావు మాత్రమే. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు జమ్ముకశ్మీర్ అంశానని వాడుకుంటున్నారు.

# ఎంపీ పదవితో పాటు జగన్ మీద ఆర్ క్రిష్ణయ్య సంచలనం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్ క్రిష్ణయ్య బీసీల నేత. ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో కూడా ఆయన మార్క్ చూపించుకున్నారు. ఆయన పోరాటం చేసి బీసీల హక్కు కోసం పాటుపడ్డారు. అలాంటి ఆర్ క్రిష్ణయ్య సేవలను గుర్తించి జగన్ ఆయనను కోరి మరీ రాజ్యసభకు ఎంపిక చేశారు. 2022లో ఆయన రాజ్యసభ మెంబర్ అయ్యారు. ఇంకా నాలుగేళ్ల పదవీ కాలం ఉండగా ఆయన ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. ఇదిలా ఉంటే క్రిష్ణయ్య తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి ఎంపీ పదవి ఇస్తే దానిని వదులుకుని వెన్నుపోటు పొడిచారని వైసీపీ నేతలు విమర్శలు గుప్పించారు. దీని మీద ఒక వెబ్ చానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో క్రిష్ణయ్య మాట్లాడారు. తన దృష్టిలో ఎంపీ పదవి అన్నది చాలా చిన్నది అని అన్నారు. తనది యాభై ఏళ్ల బీసీల పోరాటం అని ఆయన గుర్తు చేశారు. %ూ్రశీంశీ =ఝఱ% - లడ్డూ ఇష్యూ : టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? బీసీల హక్కుల కోసం పొరాడుతూ వారికి ఎన్నో అవకాశాలను తెచ్చినపుడు తనకు ఏ పదవి ఉందని ఆయన ప్రశ్నించారు. తన వెంట పార్లమెంట్ లో ఎవరూ లేరని ఒక్కడినే కూర్చుని జీరో అవర్ లో ప్రశ్నలు వేసినా సరైన ప్రయోజనం లేదని ఈ నేపథ్యంలో ఆ పదవి ఎందుకు అనిపించి రాజీనామా చేశానని చెప్పారు. తాను రాజ్యసభలో ఉండడం వల్ల నష్టమే ఎక్కువ ఉందని, బీసీ ఉద్యమమే ఆగిపోయింది అన్నారు. తాను బయట ఉంటే తన జాతికి న్యాయం చేయడం సాధ్యమని భావించే పదవిని వదులుకున్నాను అన్నారు.



తాను సామాజిక ఉద్యమకారుడిని అని తనకు పదవులతో పని లేదని ఆయన చెప్పారు. అందుకే తృణప్రాయంగా వదులుకున్నాను అన్నారు %ూ్రశీంశీ =ఝఱ% - గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం అదే వేరొకరు అయితే అసలు వదులుకోరని అన్నారు. ఇదిలా ఉంటే తనకు జగన్ మీద ఈ రోజుకీ అదే అభిమానం ఉందని అన్నారు. బీసీల కోసం జగన్ ఎంతో చేశారు అని అన్నారు ఆయన ఎన్నో పథకాలను కూడా ప్రవేశపెట్టారని కూడా కొనియాడారు. తాను జగన్ కి నష్టం చేయాలని కూడా అనుకోలేదని తన విధానాలు తన నిర్ణయాల కోసమే ఇలా చేశాను అని ఆయన స్పష్టం చేశారు. ఇక తాను వదిలేసిన తరువాత ఎంపీ పదవి టీడీపీకి పోయినా మరో పార్టీకి పోయినా తనకేంటి సంబంధం అని ఆయన ప్రశ్నించారు. ఇవన్నీ పక్కన పెడితే క్రిష్ణయ్య ఎంపీ పదవి చిన్నది అంటున్నారు. మరి తెలంగాణాలో కొత్త పార్టీ పెట్టే ఆలోచన ఉందని అంటున్నారు. ఆయన ఉద్దేశ్యం ఏమిటి అన్న చర్చ సాగుతోంది %ూ్రశీంశీ =ఝఱ% - నస్రుల్లాను ఇజ్రాయెల్ కు పట్టించింది ఇరానే...? పెద్ద పదవి అంటే సీఎం పదవా అన్న మాట కూడా ఉంది. క్రిష్ణయ్య బీసీలను అందరినీ ఒక్కటిగా చేసి పార్టీ పెట్టి రేపటి రోజున రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తారా అన్న చర్చ కూడా వస్తోంది. అందుకే ఆయన రాజ్యసభ వదిలేశారా అని కూడా అంటున్నారు. ఇంకో వైపు చూస్తే ఆయన బీజేపీలో చేరుతారని కూడా అంటున్నారు. ఆయన బీజేపీలో చేరితే కచ్చితంగా ఆయన పేరుని సీఎం పదవికి పరిశీలిస్తారు అని అంటున్నారు. ఆ విధంగా క్రిష్ణయ్య పెద్ద పదవికే గురి పెట్టి చిన్న పదవి అయిన ఎంపీని వదిలేశారా అన్నది మరో డౌట్. ఏది ఏమైనా క్రిష్ణయ్య నిర్ణయం టీడీపీకి ఆయాచిత వరం అయింది. ఏపీ నుంచి ఇద్దరు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేశారు. ఆ పదవులలో టీడీపీ తన వారికి చాన్స్ ఇస్తుంది. అదే సమయంలో వారికి కూడా ఎక్కడో అకామిడేట్ చేయాల్సి ఉంటుంది. కానీ క్రిష్ణయ్యకు అలాంటిది ఇవ్వాల్సింది లేదు. ఆయనే స్వచ్ఛందంగా పదవిని వదులుకున్నాను అని చెబుతున్నారు. దాంతో టీడీపీకి కోరి మరీ నాలుగేళ్ళ ఎంపీ పదవి దక్కుతోందని అని అంటున్నారు.

# కాకినాడ వాసి ఫిర్యాదు.. యాపిల్ కు రూ.లక్ష జరిమానా!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇచ్చిన ప్రకటనలకు తగ్గట్లుగా మాట నిలబెట్టుకోనందుకు యాపిల్ సంస్థకు బిగ్ షాక్ తగిలింది. ఇందులో భాగంగా వినియోగదారుల కమిషన్ యాపిల్ సంస్థకు లక్ష రూపాయలు జరిమానా విధించింది. ఇప్పుడు ఈ విషయం ఆసక్తిగా మారింది. ఈ మేరకు యాపిల్ పై వినియోగదారుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన వ్యక్తి కాకినాడకు చెందిన చందలాడ పద్మరాజు. అవును... ఐఫోన్ కోంటే ఇయర్ పాడ్స్ ఉచితంగా ఇస్తామని యాపిల్ సంస్థ ప్రకటించింది. దీంతో.. కాకినాడలోని సూర్యారావు పేటకు చెందిన చందలాడ పద్మరాజు 2021 అక్టోబరు 13న యాపిల్ అధికారిక వెబ్ సైట్ నుంచి రూ. 85,800 విలువైన ఐఫోన్ ను కొనుగోలు చేశారు. ఆ సమయంలో ఫోన్ కొన్నవారికి రూ. 14,900 విలువైన ఇయర్ పాడ్స్ ఉచితంగా అందిస్తామని ఆ సంస్థ ప్రకటించింది. అయితే... ఆన్ లైన్ లో డబ్బులు చెల్లించిన తర్వాత పద్మరాజుకు ఫోన్ పంపించారు తప్ప ఇయర్ పాడ్స్ ఇవ్వలేదు! దీంతో బాధితుడు యాపిల్ సంస్థ ప్రతినిధులు, కస్ట్ మర్ కేర్ లను ఆన్ లైన్ లో ఎన్నోసార్లు సంప్రదించారు. అయినప్పటికీ అటునుంచి స్పందన కరువైంది. దీంతో... బాధితుడు 2022 ఫిబ్రవరి 15న కమిషన్ ను ఆశ్రయించారు. ఈ సమయంలో వాదనలు విన్న కమిషన్ ముంబై కేంద్రంగా పనిచేస్తున్న యాపిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ ఆదేశాలు జారిచేసింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్)కు చెల్లించాలని ఆదేశించింది. ఇదే సమయంలో కోర్టు ఖర్చులుగా రూ. 5 వేలు చెల్లించాలని తెలిపింది. అదేవిధంగా... రూ. 14,900 విలువైన ఇయర్ పాడ్స్ లేదా ఆ మేరకు నగదు, కొనుగోలుదారుని మానసిక క్షోభకు గురిచేసినందుకు రూ. 10వేలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కమిషన్ సభ్యురాలు చెక్కా సుశీ ఈ వివరాలను వెల్లడించారు.

# ముందు ఐమాక్స్, జలవిహార్‌లను కూల్చండి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటు గత ప్రభుత్వం లోపాలను వెలుగులోకి తెస్తూనే.. తమ ప్రభుత్వంలో అలాంటి పొరపాట్లు జరగొద్దని జాగ్రత్త పడుతున్నారు. అయితే.. ఏటా వరదల కారణంగా ప్రజలు భారీగా నష్టపోతున్నారు. అక్రమ కట్టడాలు.. ఇష్టారాజ్యంగా నిర్మించిన నిర్మాణాల వల్లే ఇలా జరుగుతోందని రేవంత్ రెడ్డి అభిప్రాయానికి వచ్చారు. దాంతో అక్రమ కట్టాల భరతం పట్టాలని భావించారు. రేవంత్‌రెడ్డి ఆలోచనల్లోంచి పుట్టుకొచ్చిందే హైడ్రా. రెండు నెలల క్రితం ఏర్పాటైన హైడ్రా.. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంలా నిలుస్తోంది. పేద, పెద్ద తేడా లేకుండా అక్రమ కట్టడాలను కూలుస్తుండడంతో చాలా వరకు హైడ్రాకు సపోర్టు లభించింది. అయితే.. కొన్ని సందర్భాల్లో ప్రజల నుంచి నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. ముఖ్యంగా మూసీ ప్రక్షాళన నేపథ్యంలో అక్కడి పరిధిలోని ఖాళీ చేయించే క్రమంలో వారి నుంచి తీవ్ర నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. %ూ్రశీంశీ =ఝఱ% - గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం కట్‌చేస్తే.. హైడ్రాను చాలా మంది స్వాగతిస్తుంటే.. పొలిటికల్‌గా మాత్రం ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. హైడ్రాపై తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి స్పందించారు. మళ్లీ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితుల ఇళ్లను కూల్చివేస్తుండడంపై ఆయన మాట్లాడుకొచ్చారు. పేదల ఇళ్లు కూలగొట్టడం సమంజసం కాదని, మురికివాడల జోలికి వెళ్లొద్దని హైడ్రాకు ముందే సూచించాను అని దానం చెప్పారు.

# తెలంగాణలో వింత.. కేసీఆర్ కట్టించిన ఇళ్లలోకి రేవంత్ గృహ ప్రవేశం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ప్రస్తుతం రెండే అంశాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.. ఒకటి హైడ్రా.. రెండో మూసీ ప్రక్షాళన.. మూడు నెలల కిందట ఏర్పడిన హైడ్రా చెరువుల పరిరక్షణలో రాజీ లేదంటూ దూసుకెళ్తోంది.. నీటి వనరులను ఆక్రమించిన వారిలో బడా బాబులు ఉన్నా వదిలి పెట్టడం లేదు. ఆదివారాలు వచ్చాయంటే హైడ్రా వారం అనే పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఎక్కడ విరుచుకుపడుతుందో తెలియడం లేదు. మరోవైపు మూసీ ప్రక్షాళన. మురికి కూపంగా మారిన ఈ నదిని ప్రపంచ ప్రఖ్యాత స్థాయికి ప్రక్షాళన చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. దీనికి అనుగుణంగా మూసీ బఫర్ జోన్, రివర్ బెడ్ (నదీ గర్భం)లో నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారిని వేరేచోటకు తరలిస్తున్నారు. %ూ్రశీంశీ =ఝఱ% - లడ్డూ ఇష్యూ : టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? రెండేళ్లలో మంచి నీరు ప్రవహించేలా 2026 జూన్ లోగా మూసీ నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసి మంచినీళ్లను ప్రవహింపజేయాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం. వాస్తవానికి కొత్త ప్రాజెక్టు మూసీ సుందరీకరణకే కాదు.. ప్రక్షాళన చేసి ప్రజలను ప్రమాదం నుంచి కాపాడే గొప్ప ఉద్దేశంతో చేపట్టింది. మూసీలోకి వస్తున్న మురుగును రూ. 3,800 కోట్లతో శుద్ధి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకు వారంలో టెండర్లు పిలుస్తున్నారు. మూసీ రివర్ ఫ్రంట్ పక్కనే 55 కిలోమీటర్ల పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో ట్రాఫిక్ తగ్గించనున్నారు. నదీ తీరం వెంట పార్కింగ్ సదుపాయాలు, పార్కులను నిర్మాణం ఇలా ఒకటేమిటి..? అనేక హంగులు కల్పిస్తున్నారు. మొత్తానికి రూ. లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన కొనసాగనుంది. ఇంతటి భారీ ప్రాజెక్టును ఎత్తుకున్న సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతున్నారు. %ూ్రశీంశీ =ఝఱ% - గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం పదివేల కుటుంబాల తరలింపు మూసీ తీరంలోని 10 వేల ఇళ్లను గుర్తించి వారిని హైదరాబాద్ లోని 14 ప్రదేశాలకు మారుస్తున్నారు. వీరికి రూ. 25-30 లక్షల విలువైన ఇళ్లను ఇస్తున్నారు. అంతేకాక మహిళలకు మెప్మా ద్వారా జీవనోపాధి కల్పించనున్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల సమన్వయంతో అర్హులకు పథకాలు అందేలా చూస్తారు. విద్యార్థుల చదువులు దెబ్బతినకుండా గురుకులాల్లో చేర్పించనున్నారు. ఇలా మూసీ పరివాహకం నుంచి తరలించినవారి సందేహాలను తీర్చేందుకు 23 ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. నిర్వాసితుల్లో దాదాపు 90 శాతం మంది ఖాళీ చేసేందుకు అంగీకరించారు. %ూ్రశీంశీ =ఝఱ% - నస్రుల్లాను ఇజ్రాయెల్ కు పట్టించింది ఇరానే...? డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి కేసీఆర్ ప్రభుత్వం ఉండగా తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై కేసీఆర్ సైతం పలు సమావేశాల్లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పేదల ఇళ్లలోకి అల్లుడు వస్తే అత్తమామలు బయటపడుకునే పరిస్థితి ఉందని.. ఇలాంటిది నివారించేందుకు డబుల్ బెడ్ రూం ఇళ్లను చేపట్టామని చెప్పుకొచ్చారు. అయితే, కేసీఆర్ ప్రభుత్వంలో ఈ పథకం అమలు పూర్తిస్థాయిలో జరగలేదనే విమర్శలు ఉన్నాయి. చాలాచోట్ల ఇళ్లు పూర్తయినా లబ్ధిదారులకు పంపిణీ కాలేదు. ఇప్పుడు హైదరాబాద్ లో మూసీ నిర్వాసితులను డబుల్ బెడ్ రూంలలోకి తరలిస్తున్నారు. 84 కుటుంబాలకు ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లు అందజేయడం గమనార్హం. మూసీ మురికి కూపం నుంచి వీరు కాస్త మంచి వాతావరణం ఉండే డబుల్ బెడ్ రూంలలోకి వెళ్లనున్నారమాట. కొసమెరుపు: మూసీ నిర్వాసితులు కొందరికి జూబ్లీ హిల్స్ లోని డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించారు. ఇక్కడి కమలానగర్ లో నిర్మించిన ఇళ్లలోకి వీరు వెళ్లనున్నారు. అంటే కేసీఆర్ కట్టించిన ఇళ్లలోకి రేవంత్ రెడ్డి గృహ ప్రవేశం అన్నమాట.

## లడ్డూ వివాదం... తిరుమలకు భక్తులు తగ్గారా ?



హైదరాబాద్ పెన్ పవర్:ఏపీలో తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వివాదం కొనసాగుతూనే ఉంది. లడ్డూ ప్రసాదం విషయంలో అపవిత్రం జరిగింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 18న ఎన్డీయే సమావేశంలో ప్రకటించారు. అంతే అది నిప్పు రవ్వలా రాజుకుంది. పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ విషయంలో అపచారం జరిగింది అన్న వార్తలతో శ్రీవారి భక్త కోటి అంతా షాక్ తిన్నారు. వారి మనోభావాలు దెబ్బ తిన్నాయి. అదే సమయంలో తిరుమల ప్రతిష్ఠను తగ్గిస్తారా అని వైసీపీ వంటి పార్టీలు విమర్శలు చేశాయి. %ూశ్రీంశీ =ఝు% - లడ్డూ ఇష్యూ : టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? ఇక హిందూ ధార్మిక సంస్థల గురించి చెప్పాల్సినది లేదు. తిరుమలలో చాలా ఏళ్ళుగా అపచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో అసలు తిరుమలలో భక్తుల రద్దీ ఎలా ఉంది. ఈ వార్తల తరువాత తిరుమలలో లడ్డూ ప్రసాదం విషయంలో భక్తులు ఏ విధంగా రియాక్ట్ అవుతున్నారు అన్నది చూస్తే చాలా ఆసక్తిని కలిగించే విషయాలు చోటు చేసుకున్నాయి. తిరుమలలో యధా ప్రకారం రద్దీ కొనసాగుతూనే ఉంది. ఒక వైపు వివాదాలు నడుస్తూన్నా ఎక్కడా భక్తులు తగ్గలేదు. ప్రసాదాల అమ్మకాల గిరాకీ కూడా ఎక్కడా తగ్గలేదు. లడ్డూలు కావాలని భక్తుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడం విశేషం. %ూశ్రీంశీ =ఝు% - గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం ముఖ్యమంత్రి చంద్రబాబు లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగింది అని 18న చెబితే 19వ తేదీన తిరుమలలో 3 లక్షల 59,660 లడ్డూలు విక్రయం జరిగాయి. ఇక 20వ తేదీన చూస్తే 3,17,954 లడ్డూలు, 21న 3,67,607 లడ్డూలు, 22న 3,46,640 లడ్డూలు, 23న 3,08,744 లడ్డూలు, 24న 3,02,174 లడ్డూలు, 25న 3,10,423 లడ్డూల విక్రయాలు జరిగాయని అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. అంటే ఏ రోజూ కూడా మూడు లక్షలకు తక్కువ కాకుండా లడ్డూలు అమ్ముడు పోయాయన్నమాట. లడ్డూ వివాదంతో అమ్మకాల జోరు తగ్గుతుందని కొంత సందేహం ఉన్నా అవన్నీ తప్పు అని తేలిపోయింది. భక్తులు అయితే స్వామి వారి ప్రసాదాన్ని కళ్ళకు అద్దుకుని తింటున్నారు. అలాగే రోజుకు డెబ్బై వేలకు తగ్గకుండా సగటున భక్తులు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుంటున్నారు. %ూశ్రీంశీ =ఝు% - నస్రుల్లాను ఇజ్రాయెల్ కు పట్టించింది ఇరానే...? ఇక లడ్డూలకు వాడే నెయ్యిలో కల్తీ చేశారని టెస్టుల్లో నిరూపితం కావడంతో వాటిని పంపించేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా తక్షణ చర్యలకు ఉపక్రమించింది. కర్ణాటక నందిని డెయిరీ నుంచి నెయ్యికి ఆర్డర్ తీసుకుంది. ఇక లడ్డూలలో నాణ్యతను కూడా పెంచేందుకు కృషి చేసింది. ఫలితంగానే ఇపుడు లడ్డూలకు డిమాండ్ మరింతగా పెరిగింది అని అంటున్నారు. తెప్పిస్తోంది. ఏది ఏమైనా శ్రీవారితో భక్తుల అనుబంధం ప్రత్యేకమైనది అని అంటున్నారు. అందుకే ఆలయ ఉపచారాలలో అపచారాల మీద అనుమానాలు ఉన్నా కూడా దేవుడే అన్నీ చూసుకుంటాడు అన్నది భక్తుల నమ్మకం ఆయన తప్పు చేసిన వారిని శిక్షిస్తారు అని కూడా నూరు శాతం భక్తులు నమ్ముతారు. మొత్తానికి చూస్తే శ్రీవారి లడ్డూల వివాదం ఆధ్యాత్మికపరంగా చూస్తే కొంత అలజడి రేపినా భక్తులు మాత్రం ఆ స్వామి సేవలో తరిస్తూనే ఉన్నారు.

# బియ్యంపై మోడీ సర్కార్ బ్యాన్ ఎత్తివేత..



హైదరాబాద్ పెన్ పవర్:దేశీయ అవసరాలకు తగినన్ని బియ్యం నిల్వలు లేని నేపథ్యంలో.. భారత్ నుంచి బాస్మతీయేతర తెల్లబియ్యం ఎగుమతిపై బ్యాన్ విధిస్తూ మోడీ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తి వేస్తూ తాజాగా నిర్ణయాన్ని ప్రకటించారు. దీంతో ప్రపంచానికి ఊరట కలిగిన పరిస్థితి. ప్రపంచంలోనే అత్యధిక బియ్యాన్ని ఎగుమతి చేసే దేశంగా నిలిచిన భారత్.. 2022లో బియ్యాన్ని ఎగుమతి దేశాల మొత్తంలో 40 శాతం భారత్ నుంచే ఎగుమతులుకావటం గమనార్హం. భారత్ నుంచి బియ్యం ఎగుమతి అయ్యే దేశాల సంఖ్య 140 కంటే ఎక్కువగా ఉందని చెబుతున్నారు. ఇతర దేశాల ఆహార భద్రత అవసరాలను తీరుస్తూ భారత్ బియ్యాన్ని ఎగుమతి చేస్తుంది. కొన్నేళ్లుగా కొనసాగుతున్న బాస్మతీయేతర బియ్యం ఎగుమతిపై ఉన్ననిషేధాన్నిఎత్తేస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేకాదు టన్ను బియ్యానికి (వెయ్యి కేజీలు) 490 డాలర్లు కనీస ధరగా నిర్ణయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. ఎగుమతి సుంకం నుంచి మినహాయింపు కూడా ఇచ్చారు. టీడీపీ ట్రాప్ లో వైసీపీ ? 2022లో ప్రపంచ వ్యాప్తంగా బియ్యం ఎగుమతులు 5.54 కోట్ల టన్నులు ఉంటే.. మన దేశం నుంచి జరిగిన ఎగుమతులే 2.22 కోట్ల టన్నులు. ఆసక్తికరమైన మరో అంశం ఏమంటే.. బియ్యాన్ని భారీగా ఎగుమతి చేసే దేశాల ఉమ్మడి ఎగుమతులు మొత్తం కూడా భారతదేశం ఒక్కటే ఎగుమతి చేసే బియ్యమే ఎక్కువగా ఉండటం ఆసక్తికర అంశంగా చెప్పాలి. బియ్యం ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశాల్లో థాయిలాండ్.. వియత్నాం.. పాకిస్థాన్.. అమెరికాలు ఉన్నాయి. మన దేశం నుంచి బియ్యాన్ని ఎక్కువగా కొనుగోలు చేసే దేశాల జాబితాను చూస్తే.. బెనిన్.. బంగ్లాదేశ్.. అంగోలా.. కామెరూన్.. జిబౌటి.. గినియా.. ఐవరీ కోస్ట్.. కెన్యా.. నేపాల్ దేశాలుగా చెప్పొచ్చు. %ూశ్రీంశీ =ఝు% - గులాబీ పార్టీలో కొత్త గుబులు రేపిన దానం బాస్మతి బియ్యాన్ని భారత్ నుంచి ఎక్కువగా ఎగుమతులు చేసుకునే దేశాల జాబితాలో ఇరాన్.. ఇరాక్.. సౌదీ అరేబియాలు ఉన్నాయి. ఎగుమతులపై విధించిన ఆంక్షల కారణంగా 2023లో భారతదేశం బియ్యం ఎగుమతులు 20 శాతం తగ్గినట్లుగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. బియ్యం ఎగుమతులపై మోడీ సర్కారు ఆంక్షలు విదింపి నేపథ్యంలో మన దేశం నుంచి బియ్యం కొనుగోలు చేసే దేశాలు థాయిలాండ్.. వియత్నాం.. పాకిస్థాన్.. మయున్మార్ దేశాలున్నాయి. వినియోగదారుల ద్రవ్యోల్బణం ఐదేళ్ల కనిష్ఠ స్థాయికి తగ్గింది. గత ఏడాది సెప్టెంబరులో 9.94 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం ఈ ఏడాది 5.35 శాతంగా నమోదైంది. ఈ నేపథ్యంలో బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# తినే తిండికి తనిఖీలేవి?

హైదరాబాద్ పెన్ పవర్: ప్రజారోగ్యంతో ముడిపడిన కీలకమైన ఆహారనాణ్యత ప్రమాణాల పర్యవేక్షణలో తెలంగాణ వెనకబడి ఉంది. 2023-24వ సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల్లో పలు అంశాల్లో రాష్ట్రం వెనకబడి ఉన్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖకు చెందిన భారతదేశ ఆహారభద్రత, ప్రమాణాల సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) వెల్లడించింది. వివిధ అంశాలను పరిశీలించి, మార్కుల ప్రాతిపదికగా నాణ్యత తనిఖీలపై ర్యాంకులను ప్రకటించింది. 100 మార్కులకు తెలంగాణ 35.75 మార్కులతో 23వ స్థానంలో ఉంది. అత్యధిక మార్కులతో కేరళ అగ్రస్థానంలో ఉండగా తమిళనాడు రెండో స్థానంలో ఉంది.

**సహాయ కేంద్రాల ఏర్పాటులోనూ...**

మానవ వనరుల అంశాల్లో నిర్దేశించిన ప్రమాణాల్లో రాష్ట్రం వెనకబడిందని నివేదిక పేర్కొంది. జనాభాకు తగిన మేర ఆహార నాణ్యత తనిఖీ ఉద్యోగులు, సిబ్బంది లేకపోవడం, రాష్ట్రస్థాయి సలహా కమిటీ ఏర్పాటు, సమావేశాల నిర్వహణకు సంబంధించిన ప్రమాణాల్లో సగంకంటే తక్కువ ఉన్నట్లు పేర్కొంది. లైసెన్స్‌లజారీకి స్పెషల్ డ్రైవ్‌లు, క్యాంపుల నిర్వహణ, కొత్త రిజిస్ట్రేషన్‌లు, నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించడం, వినియోగదారుల ఫిర్యాదులు తీసుకోవడం, సహాయ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాల్లో రాష్ట్రం బాగా వెనకబడి ఉంది. రాష్ట్ర ఆహార నాణ్యత తనిఖీ



ప్రయోగశాలలు, ఎన్ఏబీఎల్ గుర్తింపు ఉన్న రాష్ట్ర ల్యాబొరేటరీలు, వాటిలో పరికరాలు, సాంకేతిక సిబ్బంది, ల్యాబ్‌ల మ్యాపింగ్ సహా వివిధ అంశాల్లో వెనకబడి ఉందని విశ్లేషించింది. ఈట్ రైట్ ఛాలెంజ్ కార్యక్రమాల నిర్వహణ, పరిశుభ్రత రేటింగ్‌ల నిర్వహణ పరిమితంగానే ఉన్నట్లు పేర్కొంది.

**కేరళ ఎలా సాధించిందంటే..**

కేరళలో ప్రత్యేక డ్రైవ్‌లు సమర్థంగా నిర్వహించడంతో కొత్తగా ఆహారవిక్రయ కేంద్రాల లైసెన్స్‌లు భారీగా పెరిగాయి. 2023-24 సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల్లో వందశాతం తనిఖీలు చేశారు. తనిఖీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచారు. ప్రయోగశాలలను పెంచడంతో పలు ల్యాబ్‌లకు ఎన్ఏబీఎల్ గుర్తింపు లభించింది. నాణ్యత ప్రమాణాలను వెల్లడించే అత్యాధునిక యంత్రపరికరాలతో కూడిన వాహనాలను ప్రతి జిల్లాలో అందుబాటులోకి తెచ్చారు. ఉద్యోగులకు అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు వినియోగదారుల సాధికారతకు పెద్దపీట వేశారు. గతంకంటే ర్యాంకును మెరుగుపరచుకోవడం తోపాటు 'నాణ్యమైన ఆహారం' అనే అంశంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.